పెన్ పవర్
ప్రకాశం

# నిరాశ నిస్పృహల్లో ప్రభుత్వ ఉద్యోగులు

**కనీసం డి ఏ చెపుతారని ఆశించి నిరాశలో...**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 21**

గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై చర్చ రాకపోవటం పట్ల ఉద్యోగులు నిరాశకు గురయ్యారు. గురువారం నాడు ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తో సమస్యల గోడు వెళ్ల బోసుకున్నారు. దాంతో గురువారం నాడు జరిగిన కేబినెట్ సమావేశం లో తమ సమస్యల పై చర్చ జరుగుతుందని, పి ఆర్ సి కమిటీని వేయటం , ఇవ్వాల్సిన 4 డి ఏ ల్లో కనీసం ఒకటి, రెండు డి ఏ లైనా ప్రకటిస్తారని ఉద్యోగసంఘాలు ఆశించాయి . కానీ కనీసం తాము సి ఎస్ వద్ద వెళ్లబోసుకున్న సమస్యలను చర్చించక పోవటంతో ఉద్యోగ సంఘాలు ఉద్యోగులు నిరాశాజనకంగా మారారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా తం సమస్యలను పట్టించుకోక పోవటం పట్ల నిరాశగావున్నారు. గత ప్రభుత్వ హాయం నుండి మొత్తం 4 డి ఏ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి . అప్పట్లో వేసిన పి ఆర్సీ కమీషన్ ఛైర్మన్ రాజీనామా చేయడం తో ఆ కమీషన్ అబాలిష్ అయింది. కాకుండా మెడికల్ రీఅబర్స్మెంట్ సరిగా రాక పడుతున్నా ఇబ్బందులను సి ఎస్ వద్ద గోడువెళ్ల బోసుకున్నా ఫలితం లేక పోయిందని ఉద్యోగులు బాధ పడుతున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో కనీసం డి ఏ కూడా చెప్పక పోవటంతో ఉద్యోగుగులు నై రాశ్యంలో ఉన్నారు. ఈ ప్రభుత్వం కూడా తమ సమస్యలను పాట్టించు కోవటం లేదంటున్నారు. ప్రతి కేబినెట్ సమావేశంలో తమ సమస్యలు మంత్రి వర్గం చర్చించి పరిస్కారం చేస్తుందని ఎదురు చూశామని , కానీ ఫలితం శూన్యమని , వారు వాపోతున్నారు. కనీస సమస్యల పై ప్రభుత్వం స్పందించక పోవటం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# ఊరూరా కొలువుదీరనున్న గణనాథులు

## పెరిగిన ధరలు.. నిర్వాహకులపై ఆర్థిక భారం -ముస్తాభవుతున్న ఉత్సవ మండపాలు

## జోరుగా అమ్మకమవుతున్న విగ్రహాలు -ఈనెల 27న వినాయకచవితి





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ ఆగస్టు21**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మార్కాపురం పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల్లో సందడి నెలకొంది. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిం చేందుకు నిర్వాహకులు మండపాలను సిద్ధం చేస్తూ పనుల్లో నిమగ్నమయ్యారు. నియోజకవర్గం వ్యాప్తంగా వినాయక విగ్రహాలను కొనుగోలు చేసుకుంటూ నిర్వాహకులు సందడి చేస్తున్నారు. మరోపక్క అధికారులు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. మరికొన్ని చోట్ల మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. ఈ సారి నియోజకవర్గంలో వినాయక విగ్రహాలను ఎక్కువ సంఖ్యలో ప్రతిష్ఠించనున్నారు. ఊరూరా వివిధ రంగులతో ముస్తాబు చేసిన మండపాల్లో ఈనెల 27న గణనాథులు కొలువుదీరనున్నారు.

**ముస్తాబవుతున్న మండపాలు..**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మార్కాపురంలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహ కులు మండపాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. టెంట్ సామగ్రిని తీసుకువచ్చి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు మండపాలను వివిధ రూపాల్లో, రంగురంగుల డిజైన్‌లతో అలంకారానికి ప్లాన్ చేస్తున్నారు. విద్యుత్ కాంతుల నడుమ మండపాలను తీర్చిదిద్దనున్నారు. ఈనెల 27న వినాయక చవితిని పురస్కరించుకుని ఉత్సవ కమిటీలు ఆయా మండపాలలో గణనాథుడి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.

**నిర్వాహకులపై ఆర్థిక భారం..**

వినాయక ఉత్సవాలను నిర్వహించాలనే నిర్వాహకులపై గతంలో ఎన్నడు లేనంతగా ఆర్థిక భారం పడుతుందని




నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రతిష్ఠించిన నాటి నుంచి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు అయ్యే ఖర్చు ఎక్కువగానే ఉంటుందని చెబుతున్నారు. ఒక వైపు విగ్రహాల ధరలు ఎక్కువగా ఉండటంతో పాటు మండపంలో డేకరేషన్ ఖర్చులు కూడా బాగానే పెరిగాయి. విగ్రహాన్ని ప్రతిష్ఠించిన నాటి నుంచి తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే పూజా సామగ్రి, ఇతర ఖర్చులు కూడా భారీగానే ఉన్నాయి.

పెరిగిన విగ్రహాల ధరలు...

వినాయక చవితి వేడుకలను జరుపుకోవడానికి ప్రజలు వెనకాడరు. ప్రతి ఏడాది ఏడాదికి వేడుకల నిర్వహణకు ఆసక్తి కనబరచటంతో విగ్రహాల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. సుమారు రూ.500 నుంచి రూ.50వేల వరకు విక్రయిస్తున్నారు. దీంతో నిర్వాహకులు తప్పని సరి పరిస్థితుల్లో విగ్రహాలను కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఈ నెల 27న మండపాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు యువకులు, ప్రజలు,కమిటీ సభ్యులు ముందుగానే అడ్వాన్సులు ఇచ్చి బుక్ చేసుకుంటున్నారు. గతేడాదిలో ప్రతిష్ఠించిన విగ్రహాల కంటే ఈ సారి రెట్టింపు స్థాయిలో ప్రతిష్ఠించనున్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని...

మూడు దశాబ్ధాలుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన గణనాథుని విగ్రహాలను వాడ వాడల ప్రతిష్ఠిస్తుండటంతో వాటి వల్ల పర్యావరణ పరంగానే కాకుండా తాగునీరు కలుషిత మవుతోంది. దీని పర్యవసానాలు మరిన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా మనకు కనబడుతున్న క్రమంలో ఇకనైనా మట్టి ప్రతిమ. సహజ రంగులతో ఉన్న గణనాథులను పూజించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసిన తర్వాత విగ్రహాలను నిమ జ్జనం చేయడంతో నీరు కలుషతమై పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదమున్నందున ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని అధికారులు సూచిస్తున్నారు.

**అనుమతులు తప్పనిసరి : సిఐ సుబ్బారావు**

విగ్రహం ఏర్పాటు చేసే కమిటీ మెంబర్ల పూర్తి సమాచారం ముందుగానే పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుంది. స్థానిక పోలీస్ స్టేషన్ వివరాలను లిఖితపూర్వకంగా అందించాలి. విగ్రహం నిమజ్జనం రోజు ఎటువంటి డీజే సౌండ్స్ అనుమతి లేదు. గొడవలు చేస్తే మాత్రం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

## పద్ధతి మార్చుకోకపోతే

# టెర్మినేట్ చేస్తాను

## - ఐ.సి.డి.ఎస్. ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

డిపార్ట్మెంట్ తరపున చేయవలసిన కనీస విధుల నిర్వహణలోనూ నిర్లక్ష్యంగా ఉండే వారికి ఉద్యోగం ఎం దుకు?... పద్ధతి మార్చు కోకపోతే టెర్మినేట్ చేస్తాను... అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. ఐ.సి.డి.ఎస్. అధికారులతో గురువారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిపార్ట్మెంట్ తరపున అందిస్తున్న సేవలు, సిబ్బంది –;;ఖాళీలు, ఎంతమంది చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకున్నారు, వాటిని నిర్వహిస్తున్న భవనాలు (సొంత - అద్దె ), తదితర వివరాలపై కలెక్టర్ చర్చించారు. ఐసిడిఎస్ పిడి సువర్ణ ఆయా వివరాలను కలెక్టరుకు వివరించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో 12 రకాల రిజిస్టర్లు ఉంటాయని, పిల్లల హాజరు, ఎత్తు, బరువు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం పంపిణీ, వాక్సినేషన్, సెక్టార్ మీటింగ్స్ నిర్వహణ తదితర వివరాలను ఆ రికార్డులలో నమోదు చేస్తారని చెప్పారు. ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్ లలోనూ వీటిని పొందుపరచాల్సి ఉంటుందన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పిల్లల ఎత్తు, బరువుకు సంబంధించిన వాస్తవ వివరాలను కాకుండా, ఊహాజనిత వివరాలను కొందరు నమోదు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. డిపార్ట్మెంట్ తరపున చేయాల్సిన కనీస విధుల్లోనూ నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. సూపర్వైజర్లు, సిడిపివోలు ఈ విషయాలను సమగ్రంగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని పి.డి.ని కలెక్టర్ ఆదేశించారు. అప్పటికీ అంగన్వాడి కేంద్రాల్లోని సిబ్బంది పని తీరులో మార్పు రాకపోతే నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి విధుల్లో నుంచి తొలగిస్తానని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పనిచేసే వివిధ విభాగాలను సమన్వయపరుస్తూ పరిస్థితిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని పి.డి.ని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిఓ దినేష్ కుమార్, సిడిపివోలు పాల్గొన్నారు.



# బాబు పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

## పుల్లల చెరువు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 21**







పుల్లల చెరువు మండలం మానేపల్లి గ్రామంలో ముటుకుల సొసైటీ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐటివరం గ్రామం నుండి మానేపల్లి సొసైటీ కార్యాలయం వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించగా, గ్రామ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో ఛైర్మన్ పావులూరి యోగేశ్వరరావు, డైరెక్టర్లు కొటారి అచ్చయ్య, గద్దె వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేశారనీ గుర్తుచేశారు. పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయులను నియమించారని, దళితవాడల్లో పాఠశాలలు, సిమెంట్ రోడ్ల నిర్మాణం ఆయన హయాంలోనే జరిగిందని వివరించారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలను ఆకర్షించి, రాష్ట్రంలో విస్తృతంగా రోడ్ల నిర్మాణం జరిగిందని అన్నారు.వెలుగొండ ప్రాజెక్టు విషయంలో జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారని, చంద్రబాబు హయాంలో 75 శాతం పూర్తయిన ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం ఒక రంధ్రం చూపించి అంకితం చేసిందని విమర్శించారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి, కేవలం రెండు లక్షల కోట్లతోనే సంక్షేమం చేసి మిగతావి వృధా చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రజల తీర్పుతో వైసీపీ పార్టీ 11 సీట్లకే పరిమితమై, ప్రతిపక్ష హక్కు కూడా కోల్పోయిందని గుర్తుచేశారు.నాయకులు మరోవైపు తెలుగుదేశం- జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వమే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అని,బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ అని పునరుద్ఘాటించారు.స్థానికంగా రైతాంగ సమస్యల పరిష్కారం, సిమెంట్ రోడ్లు, విద్యుత్ సబ్స్టేషన్, అప్రోచ్ రోడ్లు తదితర అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వ కాలంలోనే జరిగాయని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమయ్యేది చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొలలచెరువు మండల కన్వీనర్ పయ్యాల ప్రసాద్ పుల్లలచెరువు ఎంపీపీ కందుల వెంకటయ్య,మండల సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య,పోట్ల గోవింద్, మల్లయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల నుండి రైతులు అవసరాల మేరకు ఎరువులు తెప్పించుకోవాలి





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 21**

గిద్దలూరు లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారిపేట మండలాల్లోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి డిజిటల్ క్రాఫ్ట్ సర్వే (ఈ-పంట నమోదు), స్వర్ణాంధ్ర 2047,జి.వి.ఏ, వ్యవసాయ యంత్ర పరికరాల సర్వే, పంటల భీమా,ఎరువుల నిల్వ, , అమ్మకాలు పై శిక్షణ , రివ్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఒంగోలు ఎస్. శ్రీనివాస రావు పాల్గొని ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ఈ- పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని, రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామంలోని ప్రతి ఒక్క పంట,సర్వేనెంబర్ను కూడా నమోదు చేయాలని, పంట పేరు, రకం, నీటి పారుదల, విత్తిన తేదీ, విత్తనోత్పత్తి మొదలైన వివరాలు రైతుల నుంచి సేకరించి విధిగా సర్వే చేయాలని ఎక్కడ కూడా పొరపాటులు జరగకుండా చూసుకోవాలని, పంటల బీమాకు సంబంధించి ఎంపికైన పంటలకు సంబంధించిన రైతులకు తెలియజేసి ఆగస్టు 31. లోపు బీమా కట్టుకునే విధంగా చూడాలని తెలియజేశారు. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా వ్యవసాయ ఉత్పత్తి , ఉత్పాదకలను పెంచడానికి చేపట్టవలసిన విషయాలను గ్రామస్థాయిలో రైతులకు తెలియజేసి వాటిని పెంచే విధంగా చూడాలని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులు వద్ద వ్యవసాయ యంత్ర పరికరాలు ఎన్ని ఉన్నాయనేది సర్వే చేయడం ద్వారా వాటి అవసరం ఇంకా ఎంత మేరకు ఉన్నదని తెలుసుకోవడానికి సులభతరం అవుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల నుండి రైతులు అవసరాల మేరకు ఎరువులను ఇండెంట్ పెట్టి ఏపీ మార్క్ఫెడ్ ఒంగోలు నుండి తెప్పించుకొని అవసరమైన రైతులకు ఇవ్వాలని ఎక్కడా కూడా తప్పిదాలు జరగకూడదన్నారు. అనంతరం సబ్ డివిజన్లోని నాలుగు మండలాల ప్రైవేట్ డీలర్లకు ఎరువుల నిల్వలు, అమ్మకాలు, ఎమ్మార్పీ ధరలు మీద సమీక్ష నిర్వహించి రైతులకు ఎక్కడా కూడా అవరోధాలు సృష్టించకుండా సజావుగా అమ్మకాలని నిర్వహించాలని ఎక్కడ తప్పిదాలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ద్రవ రూప ఎరువులు అయినా నానో యూరియా, నానో డిఏపి ల యొక్క ఉపయోగం గురించి రైతులకు తెలియజేసి వాటిని వాడించే విధంగా చూడాలన్నారు. అనంతరం కృష్ణం శెట్టిపల్లి గ్రామంలోని ఆముదం పంటను క్షేత్ర పరిశీలన చేసి ఆముదంలో వచ్చు చీడపీడలను గుర్తించి నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కే. రాజశ్రీ,సహాయ వ్యవసాయ సంచాలకులు ఇంచార్జి,గిద్దలూరు, శ్రీనివాస నాయక్, వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ కార్యాలయం, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, సాంకేతిక వ్యవసాయాధికారి, నాలుగు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## గిద్దలూరు వద్ద ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**
**ఒక మోటారు సైకిల్ సీజ్**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 21**

గిద్దలూరు ఫారెస్ట్ డివిజన్ లో ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 26 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ బుధవారం రాత్రి నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్ట్ రేంజ్ లోని బెస్తవారిపేట అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు గుంతపల్లి బీటు పరిధిలో చేరుకొనే సరికి అక్కడ ఒక మోటారు సైకిల్ వద్ద కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో, పోలీసులను చూసి పారిపోసాగారు. అయితే వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ముగ్గురిని పట్టుకున్నారు. వారిని విచారించడంతో అక్కడే కల్వర్టు కింద దాచి ఉంచిన 26ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని ప్రకాశం జిల్లా వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో పాటు మోటారు సైకిల్ ను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ముగ్గురుని డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ శ్రీనివాస్ విచారించగా, హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి ఎఫ్ .ఆర్ .ఎస్ యాప్ ను రద్దు చేయాలి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి**
**గ్రాట్యూటీ అమలు చేయాలి.**
**ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 21**

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో నిరసన తెలియజేశారు. ఈ నిరసనలో భాగంగా గిద్దలూరు ఎమ్మార్వో కు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ గా సమస్యలతో కూడుకున్న వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి స్వర్ణ, ఏ మున్నా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల ఆన్లైన్ యాప్ పెట్టడంతో ఈ యాప్ లలో వర్క్ చేయాలంటే సెల్ పనులు చేయకపోవడంతో ఆన్లైన్ వర్క్ చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఈ ఆన్లైన్ వర్క్ ద్వారా వర్కర్లు అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ యాపు పోసిన ట్రాక్ యాప్ ఇక ఇతర యాప్లు రద్దు చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు అంగన్వాడి వర్కర్స్ అనేక రకాల హామీలు ఇచ్చిందని అన్నారు. 42 రోజుల సమ్మె కాలం సందర్భంగా జరిగిన ఒప్పందాలు అమలు చేయాలని ఒకటికి పది సార్లు అంగన్వాడి వర్కర్స్ అని హెల్పర్స్ యూనియన్ గా ప్రభుత్వాన్ని అడిగిన స్పందించలేదని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి సాయి లక్ష్మి, డి రుతమ్మ, ఈ విశ్రాంతమ్మ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు పాల్గొన్నారు.

## టీచర్ మందలింపు.. విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన.**

**పెన్ పవర్, కంభం ఆగస్టు 21:**

టీచర్ మందలింపు మనస్థాపం చెంది ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది కంభం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ సంఘటన గురువారం చోటు చేసుకున్నది. గురుకుల పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని సృజన మనస్తాపం చెంది లైజాల్ బాత్రూం లోకి వెళ్లి తాగి స్పృహ తప్పి పడిపోయినది. ఉదయం స్టడీ అవర్ లో ప్రాజెక్టు వర్క్ విషయంలో బయాలజీ టీచర్ అందరి ముందు మందలించడమే కారణం. అయితే ఆ విద్యార్థిని కొట్టడం వల్లే మనస్తాపం చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. వెంటనే గుర్తించి బాలికను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అత్యవసర చికిత్స అనంతరం బాలికను ఉన్నత వైద్యం కోసం మార్కాపురం తరలించినట్లు సమాచారం. జరిగిన సంఘటనతో పోలీసులు స్టేట్మెంట్ రికార్డు చేసినట్లు తెలిసింది.



## కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మిని సన్మానించిన మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది.

**కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మికి జిల్లా ఉత్తమ తాసిల్దార్ అవార్డు రావడం హర్షనీయం.**
**అవార్డు లభించడం కొమరోలు మండలానికి, వ్యక్తిగతంగా తాసిల్దార్ కు గర్వకారణం.**



**కొమరోలు, పెన్ పవర్ ఆగస్టు 21**

జిల్లా ఉత్తమ తాసిల్దారుగా అవార్డు పొందిన కొమరోలు తాసిల్దారు దేవరశెట్టి భాగ్యలక్ష్మి కి గురువారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది . భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పలువురు అధికారులకు జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర మంత్రులు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించి అభినందించారు. కొమరోలు తాసిల్దార్ గా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి జిల్లా ఉత్తమ తాసిల్దారుగా ఎంపిక కావడంతో ఒంగోలులో ఈనెల 15వ తేదీ జరిగిన సన్మాన అభినందన కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా, రాష్ట్ర మంత్రులు డోల బాల వీరాంజనేయ స్వామి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ఆధ్వర్యంలో వీఆర్వోలు ,వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది ఉత్తమ సేవ అవార్డు గ్రహీత భాగ్యలక్ష్మి ని శాలువా పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు .ఆ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య మాట్లాడుతూ, తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి జిల్లా ఉత్తమ సేవా వార్డు లభించడం హర్షనీయం,అభినందనీయమని అంటూ, ఉత్తమ సేవ అవార్డు లభించడం కొమరోలు మండలానికి వ్యక్తిగతంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి గర్వకారణమని పేర్కొన్నారు. పలువురు వీఆర్వోలు మాట్లాడుతూ తాసిల్దార్ భాగ్యలక్ష్మి తాము అంకితభావంతో విధులను నిర్వహిస్తూ, తమకు పలు సూచనలు సలహాలు ఇస్తూ తమతో కార్య నిర్వహణ పనులు చేయిస్తూ కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెడుతున్నారని పేర్కొన్నారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ , వీఆర్వోలు, వీఆర్ఏలు ,కార్యాలయ సిబ్బంది సమన్వయ కృషి ఫలితంగానే తనకు జిల్లా స్థాయిలో ఉత్తమ తాసిల్దార్ అవార్డు లభించిందని అంటూ, వారందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే రాబోవు రోజులలో కూడా అందరం సమైక్యంగా సమిష్టిగా కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతోపాటు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టేందుకు పాటుపడదామని ఆమె పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు పెద్దదేవ నాయక్, రంగనాయకులు ,శ్రీవిద్య, ఇన్చార్జి మండల సర్వేయర్ శ్రీనివాసరెడ్డి ,కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి ,వీఆర్వోలు పాండు, హనీషా ,రమణారావు, పివి రమణ, ఇండ్ల నారాయణ ,రాజేశ్వరి, సిద్దయ్య ,వెంకటేశ్వర్లు, రంగనాయకులు, తాటిచెర్ల ఇన్చార్జి విఆర్ఓ నాయబ్ రసూల్ ,రంగనాథ్ ,అంకయ్య, వీఆర్ఏలు రాజేశ్వరి హబీబా పోలమ్మ మరియ జ్యోతి, తదితరులు వీఆర్ఏలు పాల్గొని అవార్డు గ్రహీత తాసిల్దార్ భాగ్యలక్ష్మి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారందరికీ భాగ్యలక్ష్మి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రోగ్రెసివ్ రైతులకు, వ్యవసాయ సహాయకులకు అవగాహన వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులబ్దిన్

**సి.యస్. పురం, పెన్ పవర్ ఆగస్టు 21**



మండల కేంద్రంలోని మండల వ్యవసాయ శాఖ కార్యలయంలో కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులబ్దిన్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ నుండి ప్రభుత్వం అమలతువున్న పథకాలు మరియు కార్యక్రమాలు గురించి మండల నాయకులు ఆధ్వర్యంలో ప్రోగ్రెస్సివ్ రైతులకు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఆధార్ నెంబర్ పట్టాదారు పాసు పుస్తకం కి లింక్ చేసుకోవడానికి రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించవలెనని,ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు అలాగే క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన) లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని, రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఆగష్టు 31 వరకు అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, యన్ సి మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పునుగుపాటి రవికుమార్, ఇండ్ల సత్యం, చావా చంద్రశేఖర్, బత్తుల వెంకటాద్రి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలు ఆకస్మిక తనిఖీ





**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 21**

పట్టణంలోని విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయధికారి అబ్దుల్ రహీం ఆకస్మికంగా తనిఖీ చేసారు. విత్తనాల లైసెన్స్, తదితర రికార్డు లను పరిశీలించి వారి వద్ద గల విత్తనాల నిల్వలనుండి నాణ్యతాప్రమాణా లను నిర్ధారించుట కొరకు శాంపిల్ సేకరించి పరిక్షల నిమిత్తం ల్యాబ్ నకు పంపించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్ద రశీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలనీ రైతులకు సూచించారు. నిభందనలను ఆతిక్రమించిన, రైతులకు రశీదు ఇవ్వకపోయిన నాసి రకము విత్తనాలను రైతులకు అంటగట్టాలని చుసిన వారి మీద విత్తన నియంత్రణ చట్ట ప్రకారం వారి లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య, ప్రత్యేక నియామక కోటాలో ఉద్యోగం పొందిన ముగ్గురికి గురువారం ఆమె నియామక పత్రాలను ఇచ్చారు. వీరిలో ఇద్దరు రెవెన్యూ డిపార్ట్మెంట్లో, మరొకరు దివ్యాగుల సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తారు. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానానికి చేరుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థుల వసతితోపాటు ఆరోగ్యం పైనా దృష్టి సారించాలి

## – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా –సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాలయాలు, హాస్టళ్ళలో ఉంటున్న విద్యార్థులకు మంచి విద్య, భోజనము, వసతితోపాటు వారి ఆరోగ్యంపైనా మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గురువారం వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెసిడెన్షియల్ విద్యాలయాలతో పాటు హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు – ఖాళీలు, మౌలిక సదుపాయాలు, సొంత – అద్దె భవనాలు, వాటిని ఉన్నతాధికారులు తనిఖీ చేస్తున్న తీరు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విధానం, ఆహార నాణ్యత, మెనూ అమలు – సమస్యలు, తదితర వివరాలపై కలెక్టర్ చర్చించారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాస్టళ్ళను తనిఖీ చేసిన వివరాలను ప్రతి వారం తనకు నివేదించాలని ఆమె ఆదేశించారు. ఆయా హాస్టళ్ళను నియోజక వర్గాల స్పెషల్ ఆఫీసర్లకు ట్యాగ్ చేస్తే వారు కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. ఆరోగ్య సమస్యలను విద్యార్థులు ప్రస్తావించినప్పుడు తేలికగా తీసుకోకుండా నిబంధనల ప్రకారం వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. హాస్టళ్ళ స్థాయిలోనే పరిష్కారం అయ్యే సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోనని చెప్పారు. హాస్టళ్ళలో పారిశుధ్యము, ప్లాంటేషన్, వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపచేసేలా నిర్మాణాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో సంబంధిత ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు త్వరగా వచ్చేలా తాను చూస్తానని, లెక్కలు, సైన్స్ పాఠ్యాంశాలను బోధించేందుకు టూటర్లను కూడా పూర్తిస్థాయిలో నిర్మించుకోవాలని అధికారులకు ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి జయ, కేజీబీవీ జి సి డి ఓ హేమలత, ఆయా శాఖల నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఏపీ చైర్మన్ బ్రహ్మం చౌదరిని కలిసిన మండవ మురళీకృష్ణ



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాదెండ్ల బ్రహ్మం చౌదరి ని ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ గురువారం తాడేపల్లి లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం, 1కె డోనార్స్ క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను బ్రహ్మం చౌదరి కి మురళీకృష్ణ వివరించారు. కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ తరపున చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్న బ్రహ్మం చౌదరి భవిష్యత్తు లో కలసి పనిచేద్దామని మురళీకృష్ణ కి తెలిపారు. ఈ నెల 24 వ తేదీ ఆదివారం ఒంగోలు బృందావన్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న 1కె డోనార్స్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొనవలసినదిగా బ్రహ్మం చౌదరిని ఆహ్వానించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు మురళీకృష్ణ తెలిపారు.

## ముప్పాళ్ళ పిఏసిఎస్ చైర్మన్ గా రమణయ్య ప్రమాణస్వీకారం



**పొన్నలూరు పెన్ పవర్ ఆగష్టు 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవులలో పొన్నలూరు మండలం , మంగపటివారిపాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్నెం రమణయ్యకు ముప్పాళ్ళ పిఏసిఎస్ అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. గురువారం ముప్పాళ్ళ సొసైటీ కార్యాలయం నందు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెం రమణయ్య ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పెరికె లక్ష్మణ్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , పొన్నలూరు మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు పెరికె గోపి , ఎండ్లూరి మల్లిఖార్జున , నల్లెపోగు సైమన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు జగన్ తోనే సాధ్యం -వైకాపా నాయకులు

**కందుకూరు పెన్ పవర్ ఆగష్టు 21**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కేవలం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని వైకాపా నాయకులు అన్నారు. మండలంలోని బలిజ పాలెం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని ఈ గడిచిన కాలంలో ప్రజలను ఎలా మోసం చేశారో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంత నష్టపోయారో ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకి వివరించారు. అబద్ధపు హామీలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు ఈదర రమేష్ , తోకల కొండయ్య, చీమల రాజా,ప్రెసిడెంట్ తోకల నర్సింగరావు, దారా ప్రకాశం, దారా ప్రసాద్, అనిల్, నరసం శ్రీను. కోటేశ్వరరావు, మాచర్ల, మాల్యాద్రి, సుందరరావు, శ్రీధర్,



వసంతరావు, లక్ష్మయ్య, పూర్ణయ్య, ఏకాంబరం రామయ్య, గోపి, శ్రీను, సోమయ్య, చుఅందూరు పాపారావు, గోకరాజు శ్రీను, గోపి, తోకల నర్సింగరావు, బుర్రి రమణయ్య, తోకల శ్రీనివాసులు, పంది నాగేశ్వరరావు, శేఖర్, దొడ్డంరెడ్డి మదన్మోహన్ రెడ్డి పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భైరవకోనలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగష్టు 21**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలోని భైరవేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసంలో శుక్రవారం నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రతాలను నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే మహిళలకు వ్రతానికి అవసరమయ్యే పూజా ద్రవ్యాలను దేవస్థానం తరపున సమకూరుస్తామని అన్నారు పవిత్రమైన ఈ శ్రావణ మాసపు పర్వదినం న గృహిణులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి అనుగ్రహం పొంది విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా రూరల్ ఎస్.ఐ జన్మదిన వేడుకలు

### ఎస్.ఐ అంకమ్మరావుకు విషెస్ చెప్పిన సీఐ సుబ్బారావు







మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు21

మార్కాపురం రూరల్ ఎస్.ఐ అంకమ్మరావు పుట్టినరోజు సందర్భంగా సహచర పోలీసులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం పోలీస్ సిబ్బంది ఆయన జన్మదిన వేడుకలను జరిపారు. టౌన్ ఎస్. ఐ సైదుబాబు, టూ టౌన్ ఎస్ఐ రాజమోహన్ సిబ్బంది అనంతరం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం సిఐ సుబ్బారావు ఈ వేడుకలో పాల్గొన్నారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తన వృత్తిలో ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించాలని దీవించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు తన పుట్టినరోజు వేడుకలను జరిపిన తోటి ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడిషన్ ల జారీలో డిగ్రీ విద్యార్హతపై

# ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### – ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు సామ్నా ప్రతినిధుల విజ్ఞప్తి





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఆగష్టు 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడిషన్ లు జారీ చేసే ప్రక్రియలో భాగంగా ఇటీవల విడుదల చేసిన జీవో నెం. 84లో రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడేషన్లకు కనీస డిగ్రీ విద్యార్హతగా పేర్కొనడం సహేతుకం కాదని, ప్రభుత్వం పునరాలోచన చేసి పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ ను విద్యారతగా జీఓ లో మార్పులు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ను ప్రకాశం జిల్లా సామ్నా ప్రతినిధులు పఠాన్ హనీఫ్ ఖాన్, బంగి లింగరాజు పలువురు జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. గురువారం ఒంగోలు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ను ప్రతినిధుల బృందం కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందించడం జరిగినది. చిన్న, మధ్య తరహా విభాగంలో గల దిన, వార, పక్ష, మాస పత్రికలలో పనిచేస్తున్న రిపోర్టర్లలో ఎక్కువ మందికి డిగ్రీ విద్యార్హత ఉండకపోవచ్చునని అందువలన అక్రిడిటేషన్ల జారీలో వారు అన్యాయానికి గురవుతారని ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. 10వ తరగతి విద్యార్హత ప్రామాణికంగా చిన్న, మధ్య తరహా పత్రికలలో పనిచేస్తున్న రిపోర్టర్ల నుండి ఎడిటర్ల వరకు పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ విద్యార్హతగా నిర్ణయించి ప్రభుత్వం జీవోలో సవరిస్తే ఎక్కువమందికి అక్రిడిటేషన్లు పొందుతారని తద్వారా నిజమైన జర్నలిస్టులకు గౌరవం.. గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు అవుతుందని సదరు వినతి పత్రంలో వారు కోరారు. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ స్పందిస్తూ చిన్న మధ్య తరహా పత్రికల జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే దిశగా తనవంతు ప్రయత్నం చేస్తానని సామ్నా ప్రతినిధులకు తెలిపారు.

# డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భళా గణేష్

### - వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీలు

### - పోస్టర్ ఆవిష్కరించిన - ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, సతీమణి నాగ సత్యలత



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

ఒంగోలు నగరంలోని రవి ప్రియా మాల్ నందు డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భళా గణేష్ పేరుతో వినాయకస్వామి పర్యావరణ ప్రతిమల పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని డీజేఆర్ ట్రస్ట్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎమ్మెల్యే దామచర్ల నివాసంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, వారి సతీమణి నాగ సత్యలత వారి కార్యక్రమ తాలూకు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు వివరాలు తెలియజేస్తూ ఈనెల 24 ఆదివారం నాడు గుంటూరు రోడ్డు లోని రవి ప్రియా మాల్ లో మధ్యాహ్నం 3.00 గంటల నుండి పోటీలు ప్రారంభమౌతాయని తెలిపారు. పోటీలను రెండు విభాగాలుగా విభజిస్తూ మొదటి విభాగంలో 10 సంవత్సరాలు నుండి 15 సంవత్సరాలు మధ్యవయస్సు వారు, రెండవ విభాగంలో 16 సంవత్సరాలు నుండి 25 సంవత్సరాలు వయస్సుగల వారు పాల్గొన్నవచ్చుని పేర్కొన్నారు. మట్టి గణపతని తయారు చేయడానికి కావాల్సిన మట్టి ఇతర వస్తువులు ఎవరకి వారే తీసుకునిరావాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి గా 10,000 వేల రూపాయలు, రెండవ బహుమతి గా –5,000 వేల రూపాయలు, మూడవ బహుమతి గా –2,000 వేల రూపాయలు తోపాటు ముగ్గురుకి ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు, మరిన్నీ వివరాల కొరకు ఫోన్ 9177582347, 9059603597 నెంబర్లు సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### – చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీజిఈఏ ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం చర్చా కార్యక్రమం గురువారం ఒంగోలులోని ఓల్డ్ రిమ్స్ క్యాంపస్ నందు గల డిపిహెచ్ ల్యాబ్ ఆఫీస్ ఆవరణలో జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రంగారెడ్డి, ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు,యేసు రత్నం మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానసలతో పాటు డిపిహెచ్, ల్యాబ్ ఉద్యోగులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి , గోవిందరావు, పవన్, మోహన్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విజ్ఞానం

**- పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థులు ఇతర విజ్ఞానదాయకమైన పుస్తకాలు కూడా చదవాలి**

**- ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపు**








**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విజ్ఞానాన్ని అందించే, సామాజిక స్పృహ కలిగించే ఇతర పుస్తకాల పఠణం పై కూడా దృష్టి సారించాలని అందుకు విద్యార్థులకు తమ వంతు సహకారం ఉపాధ్యాయులు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కోరారు. ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్స్ ఆవరణములో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ఒంగోలు పుస్తక మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలపాటి సురేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు పుస్తకం మంచి నేస్తమన్నారు. చదువు అనేది మంచి ఆలోచనలకు చిరునామా అన్నారు. తాను పివిఆర్ హైస్కూల్లోనే విద్యను అభ్యసించానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు చందమామ, వార పత్రికలు ముందుగా చదివేందుకు తన అక్కలతో కలిసి గొడవలు పడి మరీ చదివేవాడిని అని అన్నారు. ఈ ఎస్ గార్డెన్ రచించిన కోర్టులలో లాయర్ల క్రాస్ ఎగ్జామ్ కు సంబంధించిన పుస్తకాలను ఇంగ్లీషులో ఉన్నా అర్థం చేసుకుంటూ కష్టపడి చదివే వాడిని అని గుర్తు చేశారు. తాను పెద్ద చదువులు చదవనప్పటికీ, ఎక్కువగా పుస్తకాలు చదవడం ద్వారానే ఈ స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. మాతృభాషకు తగిన ప్రాధాన్యత ఇస్తూ, ఇంగ్లీష్ కూడా నేర్చుకోవాలని పేర్కొన్నారు. గాజా యుద్ధంలో 20 వేలకు మందికి పైగా విద్యార్థులు కన్నుమూశారన్నారు. వీరిలో ఎక్కువమంది తిండి కోసం బారులుగా నిలబడి మృతి చెందిన వారే అన్నారు. అయితే అమెరికా ఈ మానవ హననం ఇంకా కొనసాగాలని కోరుతుందన్నారు.



వీటి గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే పుస్తకాలు చదవాలి అని పేర్కొన్నారు. ఇప్పటి కాలంలో విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ లకే పరిమితమై ఇంజనీరింగ్, ఎంబిబిఎస్ ఉద్యోగాలకే పరిమితమై సామాజిక స్పృహ, ఆలోచన తీరు మారిపోతుందన్నారు. వీరికి బాహ్య ప్రపంచం గురించి తెలియదన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటుగా ఇతర పుస్తకాలు కూడా చదవాలని ఈ సందర్భంగా కోరారు. మరో ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాలయాల్లో కేవలం పాఠ్యపుస్తకాలకే విద్యార్థులు పరిమితం కావాలంటూ, ఇతర వ్యాపకాలు ఉండకూడదు అంటూ జీవో తీసుకురావడం దుర్మార్గమన్నారు. తాము చిన్నతనంలో విద్యాలయాల్లో గారడీలు చూసామని, కథలు చెప్పామని, చందమామ పుస్తకాలు చదివామని, పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవడం వల్లనే తాము నేడు ఈ స్థాయిలో అనర్గళం గా మాట్లాడగలుగుతున్నామని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ప్రచార మాధ్యమాల ద్వారా మంచి పుస్తకాల పఠనంపై అవగాహన కల్పిస్తూ పుస్తకాల అమ్మకాలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ సంస్కృతి మరింతగా పెరగాలన్నారు. అందుకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఒక ఉపాధ్యాయుడు అయినందువలన బుక్ ఫెస్టివల్ ర్యాలీ లో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలులో పుస్తక మహోత్సవాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. పిల్లలకు పుస్తకాలను మరింత చేరువచేసి, మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఏ ఏ పుస్తకాలు కొనుగోలు చేయాలో అవగాహన కల్పించాలని కోరారు. విద్యాశాఖ విద్యార్థులను పుస్తక మహోత్సవానికి హాజరయ్యాల చెరువు చూపాలన్నారు. పుస్తక మహోత్సవం మరింత విజయవంతం కావాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమానికి ముందుగా స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్ నుండి పివిఆర్ గ్రౌండ్స్ వరకు పుస్తక ప్రియుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, విజయవాడ బుక్ ఫెస్టివల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మయ్య, మనోహర్ నాయుడు, జె బి బి నాయకులు సిఏ ప్రసాద్, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, కవి పొన్నూరి వెంకట శ్రీనివాసులు, మంచికంటి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించాలని నల్ల రిబ్బన్లతో అంగన్వాడీలు నిరసన




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 21**

అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడీ లకు వేతనాలు పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చెయ్యాలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, 5జి ట్యాబ్ లు ఇవ్వాలని, అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చెయ్యాలని అంగన్వాడీ టీచర్లు ఆయాలు నల్ల రిబ్బలన్లతో నిరసన వ్యక్తం చేసారు. అనంతరం సీడీపీఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి సుగుణవతమ్మ హాస్పిటల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈర్యాలీ ని ఉద్దేశించి జిల్లా నాయకులు పీసీ కేశవరావు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గా విఫలం అయ్యిందని, ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు నడిపి సమస్య లు పరిస్కరానికి తగిన చర్యలు తీసుకోవాల్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజాత, రవికుమారి, రజిని, సీత, సౌందర్య, మనో రంజిత, మాదవి, కొండమ్మ, రాజేశ్వరి, అన్నపూర్ణ, మల్లేశ్వరి సీఐటీయూ నాయకులు పి నరేంద్ర, నెహమ్మత్, టోపీవలి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులూ.. విస్తృత తనిఖీలు నిర్వహించాలి

*- జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ*

*- ప్రకాశం జిల్లా లీగల్ మెట్రాలాజి కార్యాచరణ పై ప్రాథమిక సమావేశం*





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయాల పై ప్రకాశం జిల్లా లీగల్ మెట్రాలాజి అధికారులు తనిఖీలు ముమ్మరంగా చేయాలని ప్రకాశంజిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ప్రకాశం జిల్లా లీగల్ మెట్రాలాజి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సమక్షంలో ప్రకాశం జిల్లా లీగల్ మెట్రాలాజి కార్యాచరణ పై ప్రాథమిక సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్పీజి డీలర్ల పై,డిస్పెన్సింగ్ పంప్స్ పై తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్స్, చౌక ధర దుకాణాలపై సిమెంట్, స్టీల్ దుకాణాలపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. బ్యాంక్, హాస్పిటల్స్, రైల్వే స్టేషన్,బస్టాండ్ వద్ద, స్వీట్ షాపులు, బేకరీల, బంగారం దుకాణాల పై తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో లీగల్ మెట్రాలాజి శాఖ జాయింట్ కంట్రోలర్ ఎంఎస్ఎన్ మాధురి , డిప్యూటీ కంట్రోలర్ కే. ఐజక్, పి. స్వర్ణ (అసిస్టెంట్ కంట్రోలర్),డి. అనిల్ కుమార్(ఇన్స్పెక్టర్, ఒంగోలు), ఎండి. కరిముల్లా (ఇన్స్పెక్టర్, పొదిలి),షేక్. మోహిసిన్ (ఇన్స్పెక్టర్, మార్కాపురం) పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్ రెండు బైకులు స్వాధీనం

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి ఆగస్టు21**

చెడు వ్యసనాలకు బానిసగా మారి బైక్ చోరీలకు పాల్పడుతున్న యువకుడుని మార్కాపురం పోలీసులు అరెస్ట్ చేశారు.గురువారం మార్కాపురం సర్కిల్ కార్యాలయంలో సి.ఐ సుబ్బారావు విలేఖరుల సమావేశం నిర్వహించి ముద్దాయి వివరాలు తెలియచేసాడు.ఈ చోరీలకు పాల్పడుతున్నా వ్యక్తి దోర్నాల మండలం చెర్లోపల్లి కి చెందిన యువకుడు అని తెలిపారు.మార్కాపురం లోని వివిధ ప్రాంతాల్లో సుమారు1,75000 రూపాయల విలువ గల రెండు బైక్ లను చోరీ చేశాడని పోలీసులు తెలిపారు.బైక్ బాధితుల ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాల ఆధారంగా ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేసి బైక్ లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు చెప్పారు.ఈ సమావేశంలో టౌన్ ఎస్.ఐ లు సైదాబాబు,రాజమోహన్,రూరల్ ఎస్.ఐ అంకమ్మ రావు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ హర్షిణి విద్యార్థిని గేరా అభిద్న



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కాకుండా మానసిక, శారీరిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని క్రీడలలో రాణించిన వారు విద్యలను రాణించటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అన్నారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్ కప్ పోటీలలో భాగంగా శ్రీ హర్షిణి జూనియర్ కాలేజీ విద్యార్థిని గేరా అభిద్న జిల్లా స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి జోనల్ లెవెల్ పోటీలకు అర్హత సాధించి, ఈనెల 20, 21వ తేదీలలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు జరిగిన ఏడు జిల్లాల నుండి ప్రాతినిధ్య వహించిన జోనల్ లెవెల్ పోటీలలో కాంస్య బహుమతి గెలుచుకొని ఈనెల 24వ తేదీన తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ హర్షిణి జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మా కాలేజీ విద్య తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తుందని దానిలో భాగంగా గురువారం గేరా అభిద్న అమరావతి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గేరా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు మరియు క్రీడలు రెండు, రెండు కళ్ళుగా భావించి ఉన్నత స్థాయిలో ఎదగటానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి విద్యాసంస్థల కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల డీన్ డి. ఆంజనేయులు, జనరల్ మేనేజర్ శివరాం, ప్రిన్సిపల్ రమేష్ కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెకాల మినీ కాపీలకు జీవోలు ఇవ్వాలి

**- ఒంగోలు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్**



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 21**

అంగన్వాడీ వర్కర్స్, గత సమ్మె కాలం నాటి మినిట్స్ కాపీలకు జీవో ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఎఫ్ ఆర్ ఎఫ్ యాప్స్ ,ఆన్లైన్ వర్క్ పనివారాన్ని తగ్గించాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఒంగోలు ప్రాజెక్ట్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎం ఆర్ ఓ ఆఫీస్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి నేటి వరకు అంగన్వాడీ వర్కర్స్ కు గత ప్రభుత్వం వేతనాలు పెంచలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనియన్ గా అనేక దఫాలుగా వేతనాలు పెంచాలని, గత 42 రోజులు పాటు చారిత్రక సమ్మె చేసిన సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన సమ్మె కాల మినీ కాపీలకు జీవోలు ఇవ్వాలని తదితర డిమాండ్ల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. అంగన్వాడీ కార్మికులు వేతనాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడి కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా అనంతరం ఎమ్మార్వో ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ ఎస్ .శ్రీలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ఒంగోలు ప్రాజెక్ట్ కార్యదర్శి కె.ఎమీమా,రాజేశ్వరి ,అంజున జయలక్ష్మి ,విజయ, మంజు, పద్మ ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కొండిశెట్టి వెంకటరమణయ్య



సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 21

పెంచల నరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో మహారాసుల సుబ్బయ్య మనవడు మరియు మనవరాల వివాహ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం నకు భారతీయ జనతా పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్లపల్లి వారి వివాహ వేడుకలో పాల్గొన్న సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 21**

మండలంలోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో గల మిట్టపాలెం గ్రామంనకు చెందిన గొల్లపల్లి నవీన్ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకలో కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బుజ్జిని శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు వివాహ వేడుకలో పాస్టర్ ఏలియా, నవీన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ప్రజలను నిండా ముంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైయస్సార్సీపి పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి






**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 21**

రాష్ట్ర ప్రజలను నిండా ముంచడమే కూటమి ప్రభుత్వమని వైయస్సార్సీపి పార్టీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి అన్నారు గురువారం మండలంలోని వైచర్లోపల్లి.గంటవానిపల్లె.పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో అబద్ధపు హామీలను ప్రజలకు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు పథకాలను ఎగ్గొట్టే కార్యక్రమం చేపట్టారని ఆయన దుయ్య బట్టారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఆడబిడ్డ నిధి దీపం పథకం శ్రీ శక్తి తదితర పథకాల పేరుతో ప్రజలను మోసగించి ప్రజలకు వాటి ఫలాలను అందించకుండా ఇప్పటికే ఒక సంవత్సరకాలం ఎగ్గొట్టడం జరిగిందని అదేవిధంగా అరకొరగా పథకాలను అమలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ కూటమి మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటి కార్యక్రమాన్ని చేపట్టి స్కానర్ ద్వారా ప్రతి కుటుంబానికి వెళ్లి వారికి అందినటువంటి ఫలాలు రావలసినటువంటి ప్రతిఫలాల గురించి వివరంగా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కనుక ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ఉధృతంగా కొనసాగుతుందని ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండ కట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి. చిన్నగుడిపాడు సర్పంచి వల్లపునేని పవన్ కుమార్. ఓ నాగేశ్వరావు. మాజీ ఉపాధ్యక్షుడు వై వెంకటేశ్వర రెడ్డి. అల్లు రాంభూపాల్ రెడ్డి. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బలరాం నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెన్న శివ నారాయణ రెడ్డి. కొత్తకోట బాలరాజు. సాదం. పిచ్చిరాజు రాముల నాయక్. వైఎస్ఆర్సిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్. సిహెచ్ సుబ్బారావు. దొండేటి కృష్ణారెడ్డి. వడితే బాలరాజు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసిన శాసనసభ్యులు




**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 21 :**

శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి ఇంజనీరింగ్ విద్యార్థులు విద్యార్థినిలు మాకు శ్రీకాళహస్తి నుండి ఇంజనీరింగ్ కళాశాల కరకంబాడి మీదగా తిరుపతి పోవుటకు బస్సు కావాలని విద్యార్థులు కోరడం జరిగినది, వెంటనే శాసనసభ్యులు స్పందించి శ్రీకాళహస్తి డిపో మేనేజర్ వారి కార్యాలయానికి ఫోన్ చేసి పేద ఇంజనీరింగ్ విద్యార్థులకు శ్రీకాళహస్తి నుండి కరకంబాడి ఇంజనీర్ కళాశాలుమీదుగా బస్సు నడపాలని చెప్పడం జరిగినది వెంటనే శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్ శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి, ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్ వారి సహాయ సహకారాలతో ఉదయం 7గంటలకు శ్రీ కాళహస్తి నుండి కరకంబాడి మీదుగా ఇంజనీరింగ్ కళాశాలకు బస్సును ప్రారంభించిన ఎం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు మరియు ఆర్టీసీ సిబ్బంది.

## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ఆగస్టు 21 :**

ఎక్స్ ఎమ్మెల్యే తాడిపత్రి చెంచు రెడ్డి , కర్మ క్రియలు.సంతాప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, వారి చిత్రపటానికి పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ నాయకులు శ్రీ కాళహస్తి సీనియర్ నాయకుడు రత్నం రెడ్డి బుజ్జి రెడ్డి పెరుమాళ్ రెడ్డి మార్కెటింగ్ ఎక్స్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి. మల్లెం బాకం. ముని కృష్ణారెడ్డి. లాయర్ లక్ష్మీపతి రెడ్డి విజయ్ కుమార్.ఉదయ్ కుమార్ కృష్ణారెడ్డి. సుధాకర్ రెడ్డి ఏర్పేడు మండల వైసీపీ ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి వన్నె కుల యూత్ నాయకులు శివారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

*– చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి.*

పెన్ పవర్ తర్లుపాడు ఆగస్టు 21

సీఎం సహాయనిది పేదలకు పెన్నిదని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి అన్నారు. తర్లుపాడు మండలంలోని పలు గ్రామాలలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి శుక్రవారం సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో తర్లుపాడు గ్రామానికి చెందిన మేకల చంద్రమౌళేశ్వరరావు కి రూ. 2,98,000. ఎరదేశి హేమలతకు రూ. 44,729. తాడి వారి పల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల సంజీవయ్యకు రూ. 49,665.తుమ్మల చెరువు గ్రామానికి చెందిన షేక్ బాబుకు రూ.52,205 రూపాయలు, మొత్తంగా నలుగురికి నాలుగు లక్షల 44 వేల 931 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే సతీమణి వసంత లక్ష్మి అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషిచేసిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మేకల వెంకట్ యాదవ్, టిడిపి నేతలు ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు,నంబుల లక్ష్మయ్య, కందుల చిట్టిబాబు ,గౌతకట్ల సుబ్బయ్య,ఈర్ల పెద్ద కాశయ్య,యేరువ వెంకట రెడ్డి,వెన్నా వెంకట రెడ్డి, కాశింవలి, వెన్న వెంకటరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు

# ఆన్లైన్లో నమోదు తప్పనిసరి



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 21**

ఈనెల 27వ తేది వినాయక చవితి ఉన్నందున,వినాయక విగ్రహాలను మండపాల యందు ప్రతిష్టించి పండుగ జరుపుకొనే వ్యక్తులు గణేష్ ఉత్సవ్.నెట్ అనే వెబ్సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సి.ఐ.నరసింహరాజు అన్నారు.ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విగ్రహాలను పెట్టుకునే వ్యక్తులు పైన తెలిపిన వెబ్ సైట్ ఓపెన్ చేసి పోలీస్ వారి వద్ద నుండి పర్మిషన్ తీసుకొనుటకు సదరు వెబ్ సైట్ ఓపెన్ చేయగానే గణేశ్ ఉత్సవ్ 2025 ఆన్లైన్ పర్మిషన్ పోర్టల్ ఓపెన్ అవుతుందని,అందులో అప్లై హార్ ఉన్నచోట మీ మొబైల్ నంబర్ ను ఎంటర్ చేసి జనరేట్ ఓటీపీ పైన క్లిక్ చేసిన తరువాత మీ మొబైల్ నంబర్ కు ఓటీపీ వస్తుందన్నారు.దానిని అక్కడ ఎంటర్ చేస్తే అప్లికేషన్ ఫారం ఓపెన్ అవుతుంది.తరువాత అక్కడ అడిగిన అన్ని వివరాలు తెలిపిన వాటిని పూరించిన తరువాత సదరు అప్లికేషన్ పోలీస్ స్టేషన్ కు వస్తుంది.అంతట అక్కడ నుండి పోలీస్ వారు చెక్ చేసి అనుమతి చేయడం జరుగుతుందని అన్నారు.తరువాత అదే వెబ్ సైట్ నందు క్యూఆర్ కోడ్ ఓపెన్ అవుతుందని అంతట సదరు కోడ్ డౌన్ లోడ్ చేసి,ప్రింట్ తీసి గణేష్ మండపం నందు తప్పనిసరిగా వుంచవలెనన్నారు.ఈ కోడ్ ను పోలీసులు ప్రతిరోజు వచ్చి చెక్ చేస్తారని,గణేష్ ఉత్సవములు జరుపుకునే వారందరూ కచ్చితంగా సదరు గణేష్ మండపాలలో సీసీ కెమెరాలు పెట్టవలెనన్నారు.తగిన జాగ్రత్తలు తీసుకొని, గణేష్ మండంపం నందు కమిటీ సభ్యులు ఎవరైనా ఒకరు ప్రతిరోజు ఉండాలని, అంతేకాకుండా మైక్ సిస్టం లు పెట్టదలచిన వారు మీసేవా నందు అప్లై చేసుకొని డిఎస్పీ పలమనేరు వారి వద్ద నుండి పర్మిషన్ తీసుకోవలెను. ప్రజలందరూ శాంతియుతంగా వినాయక చవితి జరుపుకోవాలని అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 21**

వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతిని తప్పనిసరిగా నిర్వాహకులు తీసుకోవాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు చెప్పారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉందన్నారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కమిటీల సభ్యులు నిరంతరం మండపాల వద్ద ఉంటూ, ప్రశాంతమైన వాతావరణంలో వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. వినాయక విగ్రహాల మండపాలను ఏర్పాటు చేసుకునేవారు డిజె సౌండ్ లు, ఎక్కువ మోతాదులో మైకులు ఏర్పాటు చేసుకోవద్దని చెప్పారు. మండపాల వద్ద ఎటువంటి ఘర్షణలు జరిగిన, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న, బాధ్యులపై బైండోవర్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి కమిటీ సభ్యులు ముందుగానే పోలీసులకు పూర్తి సమాచారం అందించాల్సి ఉందని ఆయన తెలిపారు. వినాయక చవితి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, అలాకాకుండా నియమ నిబంధనలను వ్యతిరేకించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడేదే లేదని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సమావేశంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన కూడా పాల్గొన్నారు.

## అడహాక్ తహసిల్దార్ బాధ్యతలు స్వీకరణ –షేక్. ఫజిహా



**సీతారామపురం పెన్ పవర్–ఆగస్ట్–21**

సీతారామపురం మండల అడహాక్ తహసిల్దార్ గా షేక్ ఫజిహా గురువారం బాధ్యతలను చేపట్టారు. ఈమె జిల్లా సివిల్ సప్లైస్ లో ఐఓసీఎల్ ఎల్పిజి అవుట్ లెట్ స్పెషల్ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తూ అడహాక్ తహసిల్దార్ గా బదిలీపై సీతారామపురం మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారామపురం మండలంలో నెలకొన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు రైతులకు న్యాయం చేస్తారన్నారు. ప్రభుత్వ సూచనలు ఆదేశాల అనుగుణంగా పనిచేస్తూ ప్రతి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేస్తున్న పీవీ. కృష్ణారెడ్డి సీతారామపురంలోని ఓ పొలం కు సంబంధించి మ్యుటేషన్ చేయడంలో అవకతవకలు జరిపారని కలెక్టర్ కు బాధితులు ఫిర్యాదులు చేయడంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు.జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి అవకతవకలు జరిగినట్లు నిర్ధారించడం తో తహసిల్దార్ పీవీ.కృష్ణారెడ్డిని బుధవారం కలెక్టర్ ఆనంద్ సస్పెండ్ చేశారు.

## మూఢనమ్మకాలను వదిలి ప్రశ్నించే తత్వంతోనే ప్రగతి సాధ్యం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 21**

మూఢనమ్మకాలను వదిలి ప్రశ్నించే తత్వంతోనే ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మిఠాయి యుగంధర్ బాబు అన్నారు. ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ లో మూఢనమ్మకాలు,చేతబడి,బాణామతి నిషేధించే చట్టం ప్రభుత్వం తేవాలని ఆయన కోరారు.జాతీయ శాస్త్రీయ దృక్పథం దినోత్సవం సందర్భంగా బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్రలో మూఢ విశ్వాసాల తొలగింపు కోసం కృషి చేస్తూ హత్య కాబడిన నరేంద్ర దబోల్కర్ ను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ఆగస్టు 20న నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే ను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు అరుణ్ శివప్రసాద్ చే గణిత అష్టావధానం నిర్వహించారు.ఇందులో ఎనిమిది మంది పృచ్ఛకులు అడిగే క్లిష్టమైన గణిత ప్రశ్నలకు అవధాని అబ్బురపరిచే సమాధానాలతో కార్యక్రమం అత్యంత విజ్ఞానదాయకంగా సాగింది.ధార మరియు ధారణ కలిగిన అరుణ్ శివప్రసాద్ గణిత అష్టావధానం చాలా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవారత్న శ్రీపురం సీతారామయ్య, అధ్యాపకులు కృష్ణవేణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ క్యాండిల్ ర్యాలీ

**"ఓట్ చోర్ గద్ది ఛోడ్" నినాదం తో ఓట్లు దొంగ గద్దె దిగిపోవాలి**






**దర్శి ఆగస్టు 21 పెన్ పవర్**

మండలంలోని తాళ్లూరులో మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఇటీవల కాలంలో ఎన్నికల కమిషన్ మరియు బిజెపి కుమ్మక్కై చేసిన తప్పులను ఎత్తిచూపుతూ గత కొంతకాలంగా పార్లమెంట్ బయట లోపల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న విషయం మీ అందరికీ తెలిసిందే! ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం మీద! ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి పెంచందూకు ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, ఏపీ సి సి చీఫ్ శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన దేశవ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. బీహార్ ఎలక్షన్స్ త్వరలో జరగనున్నాయి ఆ రాష్ట్రం లో 34 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయి , ఈ సందర్భంలో రాహుల గాంధీ ఎలక్షన్ కమిషన్ దృష్టి తీసుకెళ్లగా ఆ ఓట్లు అన్ని తొలగించడం గపైగింది. కావున మన రాష్ట్రం లో కూడా పెద్ద ఎత్తున దొంగ ఓట్లు ఉన్నాయి త్వరలోనే బయట పెడతము అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు , గోరంట్ల కొటేశ్వరవు గారు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కొండ్రగుంట సుబ్బారావు గారు, డియాట్రిక్ట్ కంట్రోల్ రూమ్ చైర్మన్ , బొడ్డు సతీష్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు దర్శి నియోజకవర్గ పరిశీలకులు ఇరిగినేని నరసయ్య గారు ,పాలేటి మహేష్ మరియు తాళ్లూరు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తన పాల్గొన్నారు.

## పోకూరులో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**వలేటివారిపాలెం పెన్ పవర్, ఆగస్టు 21**

మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని ఈ గడిచిన కాలంలో ప్రజలను ఎలా మోసం చేశారో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంత నష్టపోయారో ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకి వివరిస్తూ వలేటివారిపాలెం మండలంలోని పోకూరు గ్రామంలో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, తుళ్లూరి ఆదిలక్ష్మి,పొట్టేళ్ల క్రిష్టయ్య, గుత్తా గోపి,ఇరపని అంజయ్య, చప్పిడి రాధాకృష్ణ, కుమ్మరి మాల్యాద్రి, టెంకం కొండలరావు, జాగర్లమూడి రాంబాబు, నేతి మాధవ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, అత్తింటి నరసింహం, ఘట్టమనేని మాధవ, గౌతం బోయిన వెంకటేశ్వర్లు, సూరారెడ్డి మాధవరెడ్డి, ఘట్టమనేని శ్రీకాంత్, దామా సుబ్బరాయుడు, అత్తింటి చిన్నయ్య, అప్పన బోయిన రామయ్య, కంచర్ల కోటయ్య, మద్దాలి రామారావు, ఎడ్లూరి దాస్, అంచాల యోహన్, పసుమర్తి ప్రసాద్, అద్దంకి జకరయ్య, అంత్యాల మోషే, అంత్యాల ఏరియా, అంత్యల నితన్యలు, షేక్ హుస్సేన్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 21**

ఈ నెల 23 న 4వ శనివారం. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రా కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, వర్చువల్ గా జిల్లా కలెక్టర్ల తో సమావేశమై ఎంఐ ట్యాంకులు అండ్ గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, స్వామిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డి పి ఓ వెంకట నాయుడు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, సిపిడీసీఎల్ ఎస్ ఈ వెంకటేశ్వర రావు, మైన్స్ డిడి రాజశేఖర్, నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వర రావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డి ఎస్ ఓ పద్మశ్రీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీన డ్రైన్ క్లీనింగ్ , పారిశుధ్యం ప్రధానాంశంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమల నివారణకు మందులు స్ప్రే చేయడం, నీటి నాణ్యతలను పరీక్షించడం, పాఠశాలల్లో హ్యాండ్ వాష్ పై అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్వచ్ఛాంధ్రా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అక్టోబర్ 2న స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ఇవ్వనున్నట్లు సీఎస్ తెలిపారు. 12 విభాగాల వారీగా రేటింగులు ఇవ్వాలని, సేవా సంస్థలను భాగం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. స్వామిత్వ భూమి రికార్డుల సర్వే పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను మెరుగుపరచే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా చేపట్టడంతో ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు ఉండాలని స్పష్టం చేశారు.

# ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలి

## - ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లారెడ్డి




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 21**

ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరులో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఒంగోలులోని విద్యుత్ భవనంలో ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్య ఘర్ పురోగతి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షన్లు, బకాయిలు మీద ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక్క విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దానికోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సంతృప్తి లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు పట్ల ఉన్న అపోహలను తొలగించాలని ప్రతి ఒక్కరికీ స్మార్ట్ మీటర్ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మారుతున్న సమాజంలో స్మార్ట్ మీటర్ వల్ల కలిగే ఉపయోగాలను తెలియజే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్ మురళీకృష్ణ యాదవ్, ఎస్.ఈ. కట్టా వెంకటే శ్వర్లు, ఒంగోలు ఈ.ఈ మాకినేని హరిబాబు, దర్శి ఈ.ఈ పి.శ్రీనివాసులు, కనిగిరి ఈ.ఈ ఆర్.రమాకాంత్,మార్కాపురం ఈ.ఈ నాగేశ్వర రావు, కందుకూరు ఈ.ఈ నాగేశ్వర రావు, డి ఈ ఈ లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



57,58

## నల్లగుంట్ల గూడెంలో పొలము బడి కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 21**

మండలం పరిధిలోని నల్లగుంట్ల గూడెం లో వ్యవసాయ శాఖ వారు జి ఏ పి(గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ ) పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ కంది పంటలో విత్తనశుద్ధి






గురించి రైతులకు ప్రయోగాత్మకంగా చూపించడం జరిగింది. కిలో విత్తనానికి 8-10 గ్రాముల ట్రైకోడర్మా వీరిడి తో విత్తనశుద్ధి చేసినట్లయితే ఎం డు తెగులు రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ పొలం బడి కార్యక్రమం మొత్తం 14 వారాలు కంది పంట పై రైతులకు శిక్షణ మరియు పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ ద్వారా పంటలు పండించే విధంగా రైతులను తయారు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు మాధురి, రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్‌లో నిషేధిత డ్రగ్స్ అమ్మ రాదు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 21**

మెడికల్ షాప్ నిర్వాహకులు నిషేధిత డ్రగ్స్ అమ్మరాదని పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సిఐ అన్వర్ బాషా కోరారు. పట్టణంలో మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారితో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ భాషా కందుకూరు సర్కిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ అన్వర్ భాషా మెడికల్ షాప్ నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు.మెడికల్ షాపులలో నిషేధిత డ్రగ్స్ ను అమ్మరాదని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మ రాదని, ప్రతి ఒక్క షాపు వారు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తమ షాపుల ఎదుట వాహనాలను క్రమబద్ధంలో పెట్టించుకుంటూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. పై నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు పాల్గొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు.




## 22న ప్రజా ప్రతినిధులకు అధికారులకు శిక్షణ తరగతులు



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 21**

కొమరోలు మండల పరిధిలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో చెన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు . శిక్షణా తరగతులు కొమరోలు మండల పరిషత్ సమావేశపు హాలులో ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. కావున ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పంచులు ,మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు శిక్షణా తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో చెన్నారావు కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఎమ్మెల్సీ మేరిగను పరామర్శించిన ప్రముఖులు







**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 21**

ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ మురళీధర్ ను ఆయన నివాసంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి, రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి తదితరులు మేరిగ కుటుంబాన్ని పరామర్శించారు. వారు మేరిగ ఆనందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీధర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి, గూడూరు నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలివ్వాలి



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 21 :**

పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. 5జీ మొబైల్ ఫోన్లను అందించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. గ్రాట్యుటి అందించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, గురునాథం, రేవతి, ఐఎఫ్టీయూ నాయకులు భారతీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల కోసమే మాజీ ఎమ్మెల్యే ఈ హత్య ప్రయత్నం

**మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను తగలబెట్టిన టిడిపి శ్రేణులు.**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 21**

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాజీ అనే పేరుని జీర్ణించుకోలేక మా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హతమారిస్తే ఉప ఎన్నికల వచ్చి తను గెలవచ్చునని ఉద్దేశం తోటి మా ఎమ్మెల్యే పై రౌడీ మూకలతో హత్య చేయించాలని చూశారని ముసునూరు తెలుగుదేశం పార్టీ నాయకుడు బిట్రగుంట వెంకట్రావు అన్నారు. గురువారం ముసునూరు రెండో క్లస్టరీ వారితో కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరం క్వారీలో ఎమ్మెల్యే కావ్యకృష్ణ రెడ్డిని డ్రోన్ సాయంతో పసిగట్టి హత్య చేయాలని చూసినా అన్నారు. రామిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, రామిరెడ్డి ని అరెస్టు చేసేంతవరకు ఈ నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు.మాజీ ఎమ్మెల్యే తో పాటు పరారీలో ఉన్న ఇద్దరు రౌడీ షీటర్లును కూడా అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి

**సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో**

**మానవహారం నిర్వహించిన అంగన్వాడీ వర్కర్లు.**

**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 21**

ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు అండ్ హెల్పర్లు మానవహారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆ సంఘము గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు ఇప్పటి వరకు ఉన్న యాప్ లను రద్దు చేసి ఒకే యాప్ విధానాన్ని తీసుకురావాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 5జి కలిగిన కొత్త ఫోన్లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, సెంటర్లకు నాణ్యత కలిగిన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు అనేపదం తొలగించి సంక్షేమ పథకాలు కొనసాగించాలి తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనాలు పెరుగుతాయని పని భారం తగ్గుతుందని సమస్యలు పరిష్కారం అవుతాయని ఓట్లేసి గెలిపించారని అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా రకరకాల యాప్ ల పేరుతో పని భారాన్ని పెంచుతూ వేతనాలు పెంచకుండా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం చూస్తూ ఉందని ఇది ఏ మేరకు న్యాయం అని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగనవాడి వర్కర్ల సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రస్తుత సమస్యలు పరిష్కరించుకుంటే దశల వారి పోరాటాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి వై. క్రిష్ణ మోహన్, యూనియన్ అధ్యక్షులు రుక్మిణి కార్యదర్శి కే. శుభాషిని నాయకులు జయంతి, ప్రభావతి, విజయలత, రఘురావమ్మ, కళావతి, జ్యోతి, బిందు తో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.




# కాలుష్య నియంత్రణపై వెనకడుగు ఎందుకు

## - లోక్ సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న




**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 21**

బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలలో సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించేందుకు ఉద్దేశించబడిన ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్ల ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంపై తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి ఈరోజు లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ నిర్ణయం ప్రజారోగ్యం, పర్యావరణంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ స్పందించారు. 2015లో పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సల్ఫర్ డయాక్సైడ్ ఉద్గార ప్రమాణాలను నిర్ణయించిందనని, 2021లో వీటిని ప్రాంతాల వారీగా మూడు వర్గాలుగా విభజించినట్లు తెలిపారు. వివిధ సంస్థల సిఫారసులు, శాస్త్రీయ అధ్యయనాలు, సాంకేతికత కొరత, వినియోగదారులపై పడే ఆర్థిక భారం, కోవిడ్ ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం 2025 జూలై 11న కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని మంత్రి వివరించారు. డిసెంబరు 2030 లోపు మూతపడే విద్యుత్ కేంద్రాలకు "ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ యూనిట్లు" అవసరం ఉండదని, అయితే ప్లాంటు మూసివేయబోతున్నట్లు ముందుగానే అంగీకారం తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. రాజధాని ప్రాంతాలు, పెద్ద నగరాల్లోని కేటగిరీ- ఏ ప్లాంట్లు 2027 డిసెంబరు నాటికి తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. కేటగిరీ-బి ప్లాంట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ సిఫారసుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. కేటగిరీ-సి ప్లాంట్లకు ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ నిబంధనలు వర్తించవని, అయితే 2029 డిసెంబరు నాటికి తప్పనిసరిగా కాలుష్య వాయువులు ఎక్కువ ఎత్తులో వదిలేలా ఏర్పాటు చేసే పొడవైన చిమ్నీ ఎత్తు ప్రమాణాలు పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నిర్ణయం పర్యావరణ సున్నితమైన ప్రాంతాల్లో గాలి కాలుష్యాన్ని నియంత్రించడానికి, అలాగే నీరు, లైమ్‌స్టోన్ వినియోగం, అదనపు విద్యుత్ భారం, కార్బన్ ఉద్గారాలు పెరగకుండా వనరులను సంరక్షించడానికి తీసుకున్నదని మంత్రి స్పష్టం చేశారు. అన్ని ప్లాంట్లు తమ పరిస్థితులకు అనుగుణంగా వ్యయ-ప్రయోజన విశ్లేషణ ఆధారంగా టెక్నాలజీని ఎంచుకోవచ్చని తెలిపారు. తీరప్రాంత, అంతర్రాష్ట్ర ప్రాంతాల మధ్య వేరే విధానం లేదని తెలిపారు. నిర్ణయించిన గడువులు పాటించని థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణ పరిహారం విధించబడుతుందని కూడా మంత్రి హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. వాయు కాలుష్యం వలన శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు విపరీతంగా పెరుగుతున్నాయి. కాబట్టి థర్మల్ విద్యుత్ కేంద్రాలపై కఠిన నియంత్రణలు తప్పనిసరని ఎంపీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి అవసరం ఎంత ముఖ్యమో, శుభ్రమైన గాలి ప్రజలకు అందించడం అంతకంటే ముఖ్యమైన అంశమని అభివృద్ధి, పర్యావరణం రెండూ ముఖ్యమని తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు పరిసర ప్రాంతాల ప్రజలు కాలుష్యం కారణంగా రకరకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాయుడుపేట సాగర్ మాల రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 21**

నాయుడుపేట సాగరమాల రోడ్డు పనులను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులు నాయుడుపేట ప్రాంతంలో సాగర్ మాల రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు. అలాగే రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం ఇప్పించేలా చూడాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి డి చౌదరి,రైతులు సన్నారెడ్డి హరినాద్ రెడ్డి,కామిరెడ్డి విజయసారథి రెడ్డి,కామిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నల్లారెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎం భాస్కర్,కె. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సమగ్ర యాజమాన్యంతో రైతులకు ఆదాయం




**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 21**

సమగ్ర యాజమాన్య పద్ధతులతో సాగు చేయడం వల్ల రైతులకు ఆదాయం చేకూరుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు అన్నారు. గురువారం ఓజిలి మండలం గ్రద్ద గుంట గ్రామంలో పీఎం ఆర్కే వి వై పథకం ద్వారా తిరుపతి జిల్లా వనరుల కేంద్రం వారు రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ సాగు పద్ధతుల్లో,సస్యరక్షణ పద్ధతులలో మగ్ర యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు.కేవలం రసాయన ఎరువులనే వాడకుండా సేంద్రియ ఎరువులు,జనుము జీలుగ వంటి పచ్చ రొట్టె ఎరువులు లేదా పచ్చి ఆకు ఎరువులు, జీవన ఎరువులను కలిపి వాడినట్లయితే రైతుకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.నేలకు సారం,భూమికి ఆరోగ్యం,ఆహార భద్రతతో పాటు,ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమములో గ్రద్దగుంట గ్రామ వ్యవసాయ సహాయకులు, దనదీప్,జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిప్రసాద్,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కోట సునీల్ కుమార్

**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 21:**

ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వర్చువల్ ద్వారా నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశంలో కొత్త పదవుల నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా గూడూరుకు చెందిన అడ్వకేట్ కోట సునీల్ కుమార్‌ను అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కోట సునీల్ కుమార్‌కు పలువురు న్యాయవాదులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



# మీ భద్రత మా బాధ్యత

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి.

## రూరల్ సీఐ రాజేశ్వరరావు



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 21**

కావలి రూరల్ మండలంలోని ప్రజలకు వినాయక చవితి ఉత్సవాలు శాంతి-భద్రత- సామరస్యంతో జరుపుకోవాలని రూరల్ సీఐ జి రాజేశ్వరరావు తెలిపారు. ముందుగా మండల పరిధిలోని ప్రజలందరికీ వినాయక చవితి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ విగ్రహప్రతిష్టాపన మరియు ఉత్సవాల సమయంలో అనుసరించవలసిన ముఖ్యమైన మార్గదర్శకాలు తెలియజేశారు. వినాయకచవితి, ఉత్సవాలు పోలీస్ ,మున్సిపల్ ,విధ్యుత్ శాఖల అధికారుల అనుమతితో నిర్వహించాలి అని అలాగే అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలన్నారు .ఏవైనా గణేష్ మండపాన్ని బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలంటే పోలీస్ నుండి అనుమతి తప్పనిసరి అన్నారు. ఆన్లైన్లో ద్వారా అప్లై చేయాలి అని మండపం స్థాపన రహదారి పైన, ట్రాఫిక్కు ఆటంకం కలిగించేలా ఉండకూడదన్నారు. ఒక వైపు మాత్రమే ఏర్పాటు చేయాలి అని గణేష్ విగ్రహాలను పర్యావరణ హితం దృష్టిలో ఉంచుకొని మాత్రమే పెట్టాలి అని పాప్ (ప్లాస్టర్ ఆఫ్ పారిస్), రసాయన రంగులు వాడటం మానుకోవాలి అని గట్టి మట్టి విగ్రహాలు మాత్రమే వినియోగించాలి అని సూచించారు. మైక్ మరియు స్పీకర్లు ఉపయోగించడానికి ముందు సంబంధిత పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి అని ఉత్సవ ప్రాంగణంలో ఉత్సవ కమిటి వారు మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అన్నారు. ఉత్సవ కమిటి వారు మండపం నందు త్రాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు ఏర్పాటుచేసుకోవాలి అని ఉత్సవ కమిటి వారు మండపంలో విధ్యుత్ అలంకరణను జాగ్రతగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజు రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు లౌడ్స్పీకర్లు వినియోగించరాదు అని అశాంతి కలిగించే నినాదాలు, పాటలు మరియు మద్యం సేవించడం వంటి అనుమతి లేని కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు సురక్షిత ఏర్పాట్లులు 24-7 రికార్డింగ్ ఉండాలి అని మండపాలు/ఉత్సవ ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ (నీరూ, ఇసుక) ఉండాలి అని మంటలు పట్టే పదార్థాలు దాచరాదు అన్నారు. ప్రతి మండపంలో కనీసం ముగ్గురు వాలంటీర్లు వారి కాంటాక్ట్ డిటైల్స్ స్థానిక పోలీసులకు ఇవ్వాలి అని అత్యవసర సమయంలో 112 కు కాల్ చేయాలి అని తెలిపారు. విగ్రహ నిమర్జన అధికారులు సూచించిన ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే నిమర్జన, ఊరేగింపులు, నిర్ణిత మార్గాల్లో, నిదానంగా సాగాలి అన్నారు. పటాకులు నిషేధం అని నిమజ్జనానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి అన్నారు. ఉత్సవ కమిటి వారు కచ్చితంగా ఈ నిబంధనలు పాటించాలని ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు.

# హెచ్ఐవి.. ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గూడూరు లోని ఎస్కెఆర్ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, గ్రామ ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి కారణాలు, నివారణ చర్యలు, వివక్ష రహిత జీవన విధానం, క్షయ వ్యాధి సంబంధం, చికిత్సా విధానాలు, ఎఆర్టి మందులు, ఎపిఎస్ఎసిఎస్ యాప్, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ జయచంద్ర, ఓఆర్డబ్ల్యు లు లక్ష్మీ, రమేష్,




ఎస్తేర్, బ్యూల్లా, ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# బాల్య వివాహాలపై పటిష్ట చర్యలకు అధికారులకు ఆదేశం...

## అవగాహన కల్పనతోనే అరికట్టవచ్చు... -ఆర్డీవో వంశీకృష్ణ.








**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 21**

బాల్య వివాహాలను సమర్థవంతంగా అరికట్టడానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో బాల్య వివాహాలపై తలెత్తుతున్న సమస్యలు, అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని మండలాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల చట్టాల పై బుక్ లైట్ ను ఆవిష్కరించి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ పీడీ హేన సుజనా, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ హేన సుజనా, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారి సురేష్, ఆర్డిఓ వంశీకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అధికారులదేనని తెలిపారు. పేద కుటుంబాలలో అవగాహన లోపం కారణంగానే బాల్య వివాహాలు జరుగుతున్నాయని, అలాంటి వారికి చట్టం గురించి వివరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పెళ్లి పీటల వరకు వెళ్లకముందే అరికట్టాలి అన్నారు. చైల్డ్ మ్యారేజ్ యాక్ట్-2006 ప్రకారం బాల్య వివాహాలు ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది ఖర్చు పెట్టి పెళ్లి పీటల వరకు వెళ్లిన తర్వాత ఈ కార్యక్రమాన్ని అడ్డుకుంటే నష్టపోయామని చెబుతున్నారని, అలాంటి పరిస్థితి రాకుండా పెళ్లికి చాలా ముందుగానే సమాచారం సేకరించి, సంబంధిత అధికారులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాచారం తెలిసినా చూసిచూడనట్లు వ్యవహరించేవారిపైనా చర్యలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. అవగాహన లేని కుటుంబాలపై దృష్టి సారించాలని కోరారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడానికి అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పాల్గొన్న అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పి పి.శ్రీధర్, తాసిల్దార్ పి శ్రావణ్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ జి.శ్రవణ్ కుమార్, ఐసిడిఎస్ కావలి ప్రాజెక్టు సిడిపిఓ సౌజన్య, పలు మండలాల తాహసిల్దార్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని బ్రహ్మాండంగా నిర్వహించుకుందాం

**నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి.**

**నిర్దేశించిన మార్గాల్లోనే విగ్రహాలను తీసుకెళ్లాలి.**

**డి.జె.లు, సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు బంద్.**

**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 21**

వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, వినాయక సాగర్ లో నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరంలో వినాయక చవితి నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. వినాయక చవితి, నిమజ్జనంలో ఆయా విభాగాల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి అన్ని అనుమతులు పొందేందుకు సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేశామని, తద్వారా త్వరగా అనుమతులు పొందవచ్చునని అన్నారు. ఇక విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల నుండి వినాయక సాగర్ కు వెళ్ళే మార్గాల రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బంది లేకుండా పాండ్ లో నీరు నింపాలని, ర్యాంప్ ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాలను ఏపటికప్పుడు శుభ్రం చేయించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఎక్కువ వెలుగులు వచ్చేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎస్పిడిసిఎల్ అధికారులకు సూచించారు. అరటి మాన్లు, మామిడి తోరణాలు, తదితర అలంకరణలు, డివైడర్లు ఏర్పాటు చేయాలని



టిటిడి అధికారులకు సూచించారు. బోట్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఫైర్, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మండపాల వద్ద సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు లేకుండా చూడాలని అన్నారు. ఊరేగింపులో డీజే సౌండ్లు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. విగ్రహాలు తీసుకెళ్లే మార్గంలో చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు గతంలో జరిగిన నిమజ్జన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని అందరూ కలసి కట్టుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు మెంబర్ విజయకుమార్, ఏఎస్పీ మనోహర ఆచారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఎస్పిడిసిఎల్ ఎస్.ఈ. సురేంద్ర నాయుడు, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, ఈ.ఈ.రవీంద్ర, డి.సి.పి.ఖాన్, డిఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, తహసీల్దార్ సురేష్ బాబు, ఫైర్, ఆర్టీసీ, మత్స్య శాఖ, టూరిజం శాఖ, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపి, తదితరులు పాల్గొన్నారు.



# అంగనవాడీలకు ఎఫ్ ఆర్ఎస్‌ను రద్దు చేయాలి

## కనీస వేతనం 26,000 ఇవ్వాలి -అంగన్వాడీల రాస్తారోకో





**తిరుపతి/పెన్ పవర్/ఆగస్ట్ 21**

అంగన్వాడీలకు ఎఫ్ ఆర్ ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని నేడు అంగన్వాడీల అఖిల భారత కమిటీ సిఐటియు పిలుపుమేరకు గురువారం సాయంత్రం 4:30 గంటలకు పాత మున్సిపల్ కార్యా లయం వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాస్తారోకో కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరు పతి నగర కార్యదర్శి నాగరాజమ్మ, అధ్యక్షురాలు జయప్రభ, సిఐటియు నేత కే వేణుగోపాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరం నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచడం లేదని అన్నారు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదని, వేతనాలు పెంచకపోగా ఈ కాలంలో పని భారం విపరీతంగా పెరిగిం దని అన్నారు. 42 రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు. పట్టించుకోవడంలేదని వాపోయారు. అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు, పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్స్ అమలుకు సపోర్ట్ చేయడం లేదని లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వా డీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్ని ఒక్క సారిగా రావడం లేదని నెట్ సిగ్నల్స్ లేకపోవడం. సర్వర్లు పనిచేయకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అన్ని యాప్లను కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని. ఎఫ్ ఆర్ ఎస్ ఇన్, అవుట్ రద్దు చేయాలని సెంటర్ నిర్వహణకు టేబుల్ ఇవ్వాలని ఫైవ్ జి నెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి మాతృ వందనం పథకంని కొత్తగా అంగన్వాడీలు అప్పగించారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని మినీలను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ జీవో ఇవ్వాలని, గ్రాట్యూటీ జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు గైడెన్స్ రూపొందించాలని గతంలో మాదిరే సమ్మె చేయక తప్పదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి బుజ్జి, అంగనవాడి నాయకులు గీత, వరలక్ష్మి, గోమతి, సుజిత, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, ఎల్లమ్మ, యువరాణి, రోజా తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఏడిపించెన్...! : కామిరెడ్డి

## మండల వ్యాప్తంగా 261 మందికి అనర్హత అంటూ నోటీసులు

## మండలంలో గగ్గోలు పెడుతున్న దివ్యాంగులు



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 21**

కూటమి ప్రభుత్వం దివ్యాంగులను ఏడిపిస్తుందని ప్రజలపైనే కాదు దివ్యాంగుల పైన కూడ కూటమి ప్రభుత్వనికి కనికరం కరువైందని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, వై.యస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం అనర్హత పేరుతో అడ్డగోలుగా దివ్యాంగులకు పింఛన్ ను తొలగించారాని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం మంచానికే పరిమితమైన వారికీ అనర్హత కారణమని వారికీ పింఛన్ రద్దు అని నోటీసులు ఇచ్చి నోటి కాడ కుడును లాగేస్తున్నారని మండిపడ్డారు.సరికొత్త నిబంధనలు తెరపైకి తీసుకొచ్చి పింఛన్లలో కోర్రిలు పెడుతుందన్నారు. దివ్యాంగులు అని కూడా చూడకుండా వారి పెన్షన్లు తీసేస్తే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. మండలంలో ఏకంగా 261 మందికి అనర్హత పేరుతో నోటీసులు ఇచ్చి పింఛన్లు రద్దు చేసారన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రద్దు చేసిన పింఛన్లను తిరిగి మంజూరు చేయాలని వారు కోరారు.